# శాస్త్రోక్తంగా లక్ష్మీనరసింహుడికి నిత్యారాధనలు

యాదగిరిగుట్ట, అక్టోబర్15 : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దివ్యక్షేత్రంలో స్వామి, అమ్మవార్లకు నిత్యారాధనలు శాస్త్రోక్తంగా సాగాయి. ఆదివారం తెల్లవారు జామునే ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేపట్టారు. ప్రధానాలయంలో స్వామి, అమ్మవార్లకు నిజాభిషేకం జరిపారు. నిజరూప దర్శనంలో నారసింహుడు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శనభాగ్యం కల్పించారు. ప్రధానాలయ ముఖమండపంలో శ్రీవారికి ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు దఫాలుగా భక్తులకు సువర్ణ పుష్పార్చనలు జరిపించారు. ప్రధానాలయ వెలుపలి ప్రాకార మండపంలో సుదర్శన నారసింహ హోమం జరిపిన అర్చకులు ఉత్సవ మూర్తులను దివ్య మనోహరంగా అలంకరించి కల్యాణోత్సవసేవ జరిపారు. అనంతరం కల్యాణ మండపంలో స్వామి, అమ్మవార్లను వేంచేపు చేసి కల్యాణతంతు చేపట్టారు. సుమారు గంటన్నరకు పైగా కల్యాణతంతు జరిపారు. సాయంత్రం స్వామివారికి తిరువీధి, దర్బార్ సేవలు నిర్వహించారు. రాత్రి స్వామివారికి తిరువారాధన చేపట్టి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమార్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన జరిపారు. రాత్రి ప్రధానాలయ ముఖ మండపంలో ప్రతిష్ఠామూర్తులకు తిరువారాధన, సహస్రనామార్చన జరిగాయి. పాతగుట్ట స్వామివారికి నిత్యారాధనలు వైభవంగా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు దర్శనాలు కొనసాగాయి.

# బీఆర్ఎస్‌లోకి నల్లగొండ ఎంపీపీ

- మంత్రి కేటీఆర్ సమక్షంలో చేరిన మనిమద్దె సుమన్




మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో ఎంపీపీ సుమన్, పక్కన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల కృష్ణారెడ్డి

నల్లగొండ, అక్టోబర్ 15 : నల్లగొండ నియోజకవర్గంలో ఏకైక కాంగ్రెస్ ఎంపీపీ మనిమద్దె సుమన్ బీఆర్ఎస్‌లో చేరడంతో ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి గట్టి షాక్ తగిలినట్లు అయ్యింది. స్థానిక ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డితో కలిసి విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో ఆదివారం హైదరాబాద్‌లో బీఆర్ఎస్‌లో చేరారు. మంత్రి కేటీఆర్ సుమన్‌కి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నల్లగొండ నియోజకవర్గంలో నల్లగొండ, తిప్పర్తి, కనగల్, మాడ్గులపల్లి మండలాలు ఉండగా, ఒక్క నల్లగొండ మినహాయిస్తే తిప్పర్తి, కనగల్, మాడ్గులపల్లి ఎంపీపీలు బీఆర్ఎస్‌కు చెందినవారే కాగా నల్లగొండ ఎంపీపీ సుమన్ మాత్రమే కాంగ్రెస్‌లో ఉన్నారు. ఆయన సైతం బీఆర్ఎస్‌లో చేరడంతో నియోజకవర్గంలో కాంగ్రెస్‌కు ఎంపీపీ లేకుండా పోయారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. నల్లగొండ నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి జరుగుతుందని, అది పూర్తి స్థాయిలో కొనసాగాలంటే మరోసారి కేసీఆరే సీఎం కావాలనే ఆలోచనతో బీఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల భూపాల్‌రెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందేందుకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడే కంచర్ల కృష్ణారెడ్డితోపాటు మారగోని గణేశ్ పాల్గొన్నారు.

## ఇద్దరు కాంగ్రెస్ కౌన్సిలర్లు..

చిట్యాల : చిట్యాల మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు కౌన్సిలర్లు, యువజన సంఘం నాయకుడితోపాటు మరికొంత మంది ముఖ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ పార్టీ నలుగురు కౌన్సిలర్లలో ఇద్దరు బీఆర్ఎస్‌లో చేరగా మిగిలిన ఇద్దరిలోనూ మరో కౌన్సిలర్ బీఆర్ఎస్‌లో చేరే ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. 4వ వార్డు కౌన్సిలర్ జమాండ్ల జయమ్మాశ్రీనివాస్‌రెడ్డి, 11వ వార్డు కౌన్సిలర్ గోధుమగడ్డ పద్మాజలంధర్‌రెడ్డి, యువజన కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కందాటి రమేశ్‌రెడ్డి తదితరులు మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం హైదరాబాద్‌లో మంత్రులు కేటీఆర్, గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కౌన్సిలర్లతోపాటు కాంగ్రెస్‌కు చెందిన సీనియర్ నాయకుడు కందాటి సత్తిరెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు చెరుకు సాయిరాం, గౌడ సంఘం పట్టణాధ్యక్షుడు పబ్బు జగదీశ్‌గౌడ్, రావుల మల్లేశ్, జనపాల నరేశ్, ఎన్ఎస్‌యూఐ మండలాధ్యక్షుడు చెరుకు బాలక్రిష్ణ, రావుల రాంరెడ్డి, జమాండ్ల లింగారెడ్డి, రావుల సత్యనారాయణ, సామ విజయభాస్కర్‌రెడ్డి, జమాండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, జమాండ్ల వెంకట్‌రెడ్డి పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి పాల్గొన్నారు.

# సీఎం కేసీఆరే తెలంగాణకు శ్రీరామరక్ష

- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య
- కురుమర్తికి చెందిన 50 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక



కట్టంగూర్ : కాంగ్రెస్ కుటుంబాల వారికి గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

కట్టంగూర్, అక్టోబర్ 15 : సీఎం కేసీఆరే తెలంగాణకు శ్రీరామరక్ష అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని కురమర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 50 కుటుంబాలు ఎంపీటీసీ బీరెల్లి రాజ్యలక్ష్మీప్రసాద్ ఆధ్వర్యంలో ఆదివారం నార్కట్‌పల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడుతూ.. రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ అధికారం చేపట్టడం ఖాయమన్నారు. గత తొమ్మిదేండ్లుగా బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు తెలిపారు. బూటకపు హామీలతో అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ నాయకులు పగటికలలు కంటున్నారన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్న బీఆర్ఎస్‌ను మూడోసారి ఆశీర్వదించాలన్నారు. పార్టీలో చేరిన వారిలో నర్సింగ్ లింగయ్య, ఇంద్రకంటి సైదులు, ఇంద్రకంటి లవకుమార్, ఇంద్రకంటి అంజయ్య, కన్నయ్య, సతీశ్, జానపాటి యాదయ్య, సిరికొండ లింగయ్య, కొంపల్లి రామకృష్ణ, రాములు, మైలా వీరయ్య, మారయ్య, రాజు, నర్సింహ, యల్లయ్య, వాడపల్లి రమేశ్, మాదగోని నాగరాజు, చల్లా సతీశ్ ఉన్నారు. కార్యక్రమంలో చల్లా శ్రీను, తులసయ్య, నర్సింగ్ రమేశ్, శంకర్, ఇంద్రకంటి కుమార్ పాల్గొన్నారు.

## సబ్బండ వర్గాల మద్దతు బీఆర్ఎస్‌కే

రామన్నపేట : అభివృద్ధి, సంక్షేమానికి పాటుపడుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికే సబ్బండ వర్గాలు మద్దతు పలుకుతున్నాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం మండలంలోని జనంపల్లికి చెందిన వివిధ పార్టీల నాయకులు 100 మంది నార్కట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుదన్నారు. పార్టీలో చేరిన వారిలో మాండ్ర ఉపేందర్, మేడబోయిన మహేశ్, సింగం సైదులు, బైరు శివ, నక్క రుక్కయ్య, జిల్లా శ్రీకాంత్, సంగిశెట్టి శివాజీ, నడిగోటి అంజయ్య, మేడబోయిన వెంకన్న, లింగస్వామి, గట్టు శ్యాం, నరేశ్, వరికుప్పల సతీశ్, వంగాల మత్స్యగిరి, నవీన్, గట్టు చందు, రవి, నూకల దేవేందర్, మేడబోయిన నరేశ్, బన్నీ, అక్బర్, అనిల్, బాతుక రవి, నక్క రాంనర్సయ్య, గట్టు మహేశ్, గొలుసుల శ్రీను, అరవింద్, వరికుప్పల సురేందర్, శ్రీకాంత్ ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పోశబోయిన మల్లేశం, సర్పంచ్ రేఖ యాదయ్య, ఎంపీటీసీ వేమవరపు సుధీర్ బాబు, గ్రామశాఖ అధ్యక్షుడు బండ దామోదర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బండ ఉపేందర్‌రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ నక్క యాదయ్య, నడిగోటి కృష్ణ, వార్డు సభ్యులు పోశబోయిన నర్సింహ, సంగిశెట్టి నారాయణ పాల్గొన్నారు.















హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆదివారం సీఎం కేసీఆర్ చేతుల మీదుగా బీఫామ్ అందుకుంటున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యేలు గాదరి కిశోర్‌కుమార్, చిరుమర్తి లింగయ్య, కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, కంచర్ల భూపాల్‌రెడ్డి, నోముల భగత్ కుమార్, బొల్లం మల్లయ్య యాదవ్

# అభివృద్ధికి మద్దతుగా బీఆర్ఎస్‌లో చేరికలు

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి

బొమ్మలరామారం, అక్టోబర్ 15 : సీఎం కేసీఆర్ రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మద్దతుగానే వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని మునీరాబాద్‌కు చెందిన 120 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అవినీతికి కేరాఫ్‌గా నిలిచిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులకు సీఎం కుర్చీ మీద ధ్యాస తెలంగాణ ప్రజల మీద, అభివృద్ధి మీద లేదన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదిరెడ్డి హరికాలక్ష్మారెడ్డి, బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు శ్రీపతి బాలయ్య, మండల నాయకుడు తొంట సత్యనారాయణ, ఉప సర్పంచ్ చందర్‌నాయక్ పాల్గొన్నారు.



గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి